కాశయ్యకు ముప్పాళ్ల, జంగాల పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకొని డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద ఉన్న సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాశయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

వృద్ధులకు బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : గిరిదారి మిత్రమండలి అధ్యక్షులు బవిరిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వృద్ధులకు బియ్యం పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బవిరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వయోవృద్ధులు, వికలాంగులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి దాతలు బవిరిశెట్టి షణ్ముఖ శ్రీ సాయి, పారేపల్లి శ్రీ వెంకట సాయి రామ్‌లు సహకరించినట్లు తెలిపారు. కార్యదర్శి పలకలూరు శివరావు, కోశాధికారి దిండు రాజశేఖర్, సభ్యులు పబ్బిశెట్టి సంజీవరావు, గార్లపాటి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ జువెల్స్ ఆభార్ కలెక్షన్

గుంటూరు: రిలయన్స్ జ్యూవెల్స్ ఆభార్ కలెక్షన్ ఆవిష్కరించింది. ప్రత్యేకమైన తన వార్షికోత్సవానికి గుర్తుగా, రిలయన్స్ జువెల్స్ ఈనెల 31వ తేదీ వరకు బంగారు ఆభరణాల మజూరి, వజ్రాల ఆభరణాల విలువపై 25 శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. రిలయన్స్ జువెల్స్, తన 16వ వార్షికోత్సవానికి గుర్తుగా ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆభార్ కలెక్షన్ ప్రారంభించింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ కలెక్షన్ రిలయన్స్ జువెల్స్ విజయానికి తన వినియోగదారుల మనసులలో గూడుకట్టుకున్నందుకు ఒక కృతజ్ఞతగా అందిస్తుంది.

ఉప ఎన్నికల ఫలితాలతో ప్రభుత్వంలో వణుకు

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాలతో వైసీపీ ప్రభుత్వంలో వణుకుపుట్టిందని టీడీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యాలు, దోపిడి, అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేకుండా పోయిందన్నారు. వేల మంది డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు రాక నానా ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎంతో కొంతమేర ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. నేడు ఆ దుస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ద్వారకానగర్‌లో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-మంగళగిరి : ద్వారకా నగర్‌లోని నల్ల గొర్ల పిచ్చయ్యకు చెందిన పురిల్లు ప్రమాదపు శాత్తు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధమై కుటుంబం నిరాశ్రయులయ్యారు. శనివారం రాత్రి పొయ్యి మీద వంట చేసుకునే సమయంలో పొయ్యిలోని నిప్పురవ్వలు ఇంటికి అంటుకొని ప్రమాదవశాస్తు ఇల్లు దగ్ధమైంది. పిచ్చయ్య గొర్రెల కాపరిగా జీతంకు పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటాడు. అగ్ని ప్రమాదంతో ఇంటితోపాటు సామాగ్రి, వస్త్రాలు అన్ని దగ్ధం అవడంతో నిరాశ్రయులయ్యారు. సుమారు మూడు లక్షల రూపాయలు వరకు ఆస్తి నష్టం జరిగింది. బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన తహాశీల్దార్ దీంతో సమాచారం తెలుసుకున్న తహాశీల్దారు జీవీ రామప్రసాద్ ఆదివారం దగ్ధమైన నివాస గృహాన్ని పరిశీలించి, బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం అందజేయటానికి కలెక్టర్ దృష్టికి, ఇంటి నిర్మాణం కోసం గృహ నిర్మాణ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటి నిర్మాణంకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు, వీఆర్వో రాజ్యలక్ష్మి, యదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు వైసీపీకే..

విశాలాంధ్ర-మేడికొండూరు: పంచాయతీ ఉప ఎన్నికలలో వైసీపీ గెలుపు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనకు నిదర్శనమని తాడికొండ నియోజకవర్గం వైసిపి పార్టీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్ కుమార్ గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. 66 సర్పంచ్ ఎన్నికలలో 53 వైసిపి పార్టీ, 243 మెంబర్ల ఎన్నికలలో 149 వైసిపి పార్టీ గెలుచుకొని ప్రభంజనం సృష్టించిందని అన్నారు. ప్రజల మద్దతు 100 శాతం వైసిపి పార్టీకి ఉందని తెలిపారు. ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపీఎన్జీవో మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీఎన్జీఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఈనెల 21,22 తేదీల్లో జరగనున్న 21వ రాష్ట్ర మహాసభలకు మంగళగిరి యూనిట్ నుండి ఉద్యోగులందరూ హాజరై జయప్రదం చేయాలని ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ మంగళగిరి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, బాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాగబ్రహ్మం ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. మహాసభలకు హాజరయ్యే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 1570 జీవో ప్రకారం స్పెషల్ క్యాజువల్ లీవ్ ను మంజూరు చేసినట్లు చెప్పారు. మంగళగిరి యూనిట్ నుండి మహాసభలకు వీలైనంత వరకు ఉద్యోగులు హాజరవ్వాలని కోరారు.

యువగళం విజయవంతంపై కృతజ్ఞతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లిలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తాడేపల్లి టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. ఆదివారం తాడేపల్లిలో మాట్లాడారు. పట్టణ, రూరల్ ప్రాంతాల్లో జరిగిన యువగళం పాదయాత్రకు భారీగా మద్దతు తెలిపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

26న జిల్లాకు 'బస్సు యాత్ర'

- రెండు రోజుల పాటు కొనసాగనున్న ప్రచార జాతా
- తుళ్లూరు, మంగళగిరి, గుంటూరులో బహిరంగ సభలు
- హాజరుకానున్న బినయ్ విశ్వం, రామకృష్ణ
- ప్రజలు, పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపు
- పోస్టర్ ఆవిష్కరణలో జంగాల

విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు : 'రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ప్రారంభమైన బస్సు యాత్ర ఈ నెల 26వ తేదిన గుంటూరు జిల్లాలోకి ప్రవేశించనుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. మల్లయ్య లింగంభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి ఈ నెల 17న ప్రారంభమైన బస్సు యాత్ర సెప్టెంబర్ 8వ తేదిన తిరుపతిలో జరిగే బహిరంగ సభతో ముగియనుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ యాత్రలో భాగంగా గుంటూరు జిల్లాలోకి రానుందన్నారు. ఈ సందర్భంగా 26న ఉదయం 11 గంటలకు తుళ్లూరు సెంటర్‌లో అమరావతినే రాజధానిగా కొనసాగించాలని కోరుతూ భారీ బహిరంగ సభ, అదే రోజు సాయంత్రం 6 గంటలకు మంగళగిరిలో జగన్ పాలనా వైఫల్యాలపై బహిరంగ సభ జరుగనుందని వివరించారు. 27వ తేదిన ఉదయం 10.30 గంటలకు గుంటూరులో జరిగే బహిరంగ సభ ద్వారా మోదీ దుర్మార్గం, ద్రోహం, మోసం గురించి ప్రజలకు తెలియజేస్తామని వెల్లడించారు. ఆయా సభలకు ముఖ్యఅతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు బినయ్ విశ్వం, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి దేశ ప్రజలకు సామాజిక భద్రత లేకుండా పోయిందని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రభుత్వ, పారిశ్రామిక రంగాలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానాల కారణంగా పేదలు మరింత పేదలుగాను, కుబేరులు మరింత కుబేరులుగాను మారుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టి మూడు రాజధానుల పల్లవితో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో మాట తప్పి మడమ తిప్పారని మండిపడ్డారు. ప్రత్యేక తరగతి హోదా, విభజన హామీల అమలు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీ వంటి అంశాలలో కనీసం నోరు మెదపటం లేదని దుయ్యబట్టారు. 32 మంది విద్యార్థుల ప్రాణత్యాగాలు, 69 మంది వామపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీల పదవీ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును మోదీ అమ్ముతుంటే జగన్ చోద్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి రాజకీయాలలో వస్తున్న నూతన సంస్కృతి కారణంగా హింస ధ్వని పెరిగిపోయి మర్యాదస్తులు రాజకీయాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో దేశ రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని రక్షించుకోవడానికి... దేశ ఆర్థిక, పారిశ్రామిక రంగాలను కాపాడుకోవడానికి సీపీఐ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్ర సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య పాల్గొన్నారు.

రేపటి ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22వ తేదిన సీడీఎంఏ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బందెల రవి కుమార్ పిలుపునిచ్చారు. మల్లయ్యలింగంభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కరోనా కాలంలో ఐదు రోజులు సమ్మె చేసి సాధించుకున్న రూ.3 వేలు తప్పా ఆనాడు మంత్రులు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మున్సిపల్ కార్మికుల ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. డ్రైవర్లు, డ్రైనేజి తదితర ఇంజనీరింగ్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు రూ.6 వేలు విడుదల చేయాలని, ఎస్ఐపీ, పీఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 60 సంవత్సరాలు నిండిన, చనిపోయిన వారి పిల్లలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు జరపాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాలో మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోటి వీరాంజనేయులు, రూతు శ్రీనివాసరావు, బాలయ్య, సద్గుణ రావు, రాజా, దేవన్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్ర జయప్రదం చేయండి..

విశాలాంధ్ర-తాడేపల్లి: 'రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి' అని నినదిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం తాడేపల్లి కార్యాలయంలో తాడేపల్లి కౌన్సిల్ సమావేశం పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 17న విశాఖపట్నంలో ప్రారంభమైన సీపీఐ ప్రచార జాత బస్సు యాత్ర ఆగస్టు 26వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు మంగళగిరి చేరుకుంటుందని ఈ యాత్రను జయప్రదం చేయాలని, మంగళగిరిలోని ఆటోనగర్ వద్ద గల ఆల్ఫా హెూటల్ వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకొని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని, ఏపీకి ప్రత్యేక హెూదా, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 26, 27 తేదీల్లో జరిగే బస్సు యాత్రలో సీపీఐ నాయకులు కార్యకర్తలు, రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు, మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ తాడేపల్లి మండల కార్యదర్శి ముసునూర్ సుహాస్ విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణను విరమించుకుని, ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని సొంతగనులు కేటాయించాలని భూ నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సినియర్ మానికొండ డాంగే, మునగాల రామారావు, గుంటక సాంబిరెడ్డి, జి.శివ, షేక్ కాసెం, శీలం శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక భావాలు కల వ్యక్తి రాజీవ్

విశాలాంధ్ర-గుంటూరు : ఆధునిక భావా లు, నిర్ణయాత్మక శక్తి కలిగి... అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు. గుంటూరు లాలాపేటలోని పెద్ద మసీదు మహబూబ్ సుభాని జెండా చెట్టు వద్ద రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జమీల్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో యువ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ ప్రపంచంలోనే అతి పిన్న వయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఒకరని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో లైసెన్స్ విధానం సరళీకరణ, సాంకేతిక పరిశ్రమపై పన్నుల తగ్గింపు, టెలికమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్థలకు సంబంధించి దిగుమతి విధానాలను సంస్కరించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీపీ నాయకులు రఫీబేగ్, సుభాని, ముస్తఫా, షేక్ మస్తాన్, రజాక్, అస్లామ్, మున్నా పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పార్టీ ఇంచార్జి షేక్ సలీం, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సలీం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలోకి ఐటీ వంటి టెక్నాలజీని, 18 సంవత్సరాల ఓటు హక్కు, కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు వంటి ఎన్నో వినూత్నమైన పథకాలను తీసుకొచ్చారన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మంగళగిరి, తాడేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుప్పాకుల కృష్ణారావు చౌదరి, పఠాన్ సుభాని, జిల్లా కాంగ్రెస్ కాపు రిజర్వేషన్ సాధికార చైర్మన్ రేమినిశెట్టి హనుమంత రావు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూర్మాల రాధిక, నాయకులు గోలి సాంబశివరావు, షేక్ జల్లు, కురగంటి చిక్కయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు నగరపాలక సంస్థ కార్యాలయం, రాజీవ్ సెంటర్, భార్గవ్ పేటలలోని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

జానపద కళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర, తెనాలి : అభ్యు దయ కళాసమితి, బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్, తెనాలి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జా తీయ జానపద కళ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వ హించారు. తెనాలి గాంధీనగర్ బొల్లిముంత ఫౌండేషన్ ప్రాంగణంలో ప్రారంభమ య్యాయి. కన్వీనర్ బొల్లిముంత కృష్ణ స్వాగతం పలుకుతూ జానపద కళారూపాల సదస్సు రెండు రోజుల పాటు నిర్వహిస్తారని చెప్పారు. విద్యా కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, జానపద కళలు పూర్వం నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉన్నాయని, కాని వాటికి తగిన ప్రోత్సాహం లేదన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు లక్కరాజు లక్ష్మణరావు మాట్లాడుతూ, జానపద కళలు అంతరించిపోకుండా వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం అందరూ చేయాలన్నారు. కోలాటం, చెక్కభజన గురువు సనకా ప్రసాద్ (అత్తోట) వాటి పూర్వోత్తరాలను వివరించారు. సాహితీ జానపద విశ్లేషకులు పాతూరి సుబ్రహ్మణ్య కవి మాట్లాడుతూ, నేడు జానపదానికి దూరంగా జనపదం వుందని జానపద కళలను ప్రజలు ఆదరించాలని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యంవి రఘునాధరావు జానపద కళా రూపాలు వంద వరకు వున్నాయని వాటిని వివరించారు. హరికథా భాగవతారిణి బెజ్జంకి నాగమణి మాట్లాడుతూ, బుర్రకథ, పిచ్చిగుంటల కథ, యానాది బాగవతం గతంలో గ్రామ గ్రామాన ప్రదర్శనలు జరుగుతూ వుండేవని, బుర్రకథ మినహా అవి కనిచూపు మేరలో కనిపించడం లేవని చెప్పారు. నటి వాల్మీకి విజయలక్ష్మి, గాయకురాలు శారదా చలపతి, లక్ష్మీజ్యోతి, శివకుమారి, విజయదుర్గ, సర్దెన శ్రీనివాసరావు, యర్రు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'కిడ్నీలు నిరంతరం రక్తాన్ని శుద్ధి చేస్తాయి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కిడ్నీలు నిరంతరం మన శరీరంలో రక్తాన్ని శుద్ధి చేసి అన్ని అవయవాలకు రక్తాన్ని సరఫరా చేస్తుందని ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ వి.వెంకటనాయుడు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మూత్రాశయం, ప్రొస్టేట్ గ్రంధికి సంబంధించిన సమస్యలు-వాని నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్ వెంకటనాయుడు ఆరోగ్య సభలో వివరించారు. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసే సామర్థ్యం కోల్పోతే ఆ వ్యాధిగ్రస్తునికి డయాలసిస్ చేయాల్సి వస్తుందన్నారు. బీపీ, మధుమేహం ఉన్న వారికి కిడ్నీ (మూత్రపిండ)సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే మధుమేహం, రక్తపోటు సమస్యలు ఉన్న వారు మూత్రపిండ సమస్యలకు సంబందించిన సిరమ్ పరీక్ష, యూరిన్ పరీక్షలు సంవత్సరంలో ఒక సారైన చేయించుకోవాలని సూచించారు. మనం తీసుకునే ఆహారంలో ఉప్పు, జంక్‌ఫుడ్ తగ్గించాలని, అలాగని ఉప్పు తినకుండా ఉండటం కూడా ప్రమాదమని తెలియజేశారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీటిని తాగటం మంచిదని, లేకుంటే మూత్రపిండాల్లో రాళ్ళు ఏర్పడే అవకాశాలు ఉంటా యని చెప్పారు. జన్యుపరంగా, జీవనశైలి మూలంగా కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయని, అవి 5ఎంఎంలోపు పరిమాణంలో ఉంటే యూరిన్‌లో పడిపోతాయని, అలా కాకుండా 10ఎంఎం పరిమాణం ఉంటే శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుందన్నారు. మూత్రపిండాలు రోజుకు 180 లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తుందని, రోజుకు మూడు లీటర్ల మూత్రం వచ్చేలా నీరు తాగితే మంచిదని సూచించారు.

కష్టపడి పని చేసే వారికి వైసీపీలో సముచిత స్థానం

మల్లెమూడి సతీష్ అందుకు నిదర్శనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విలక్షణమైన రాజకీయాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలయమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. ధన బలం, కుల బలం, వారసత్వ రాజ కీయాలకు దూరంగా కష్టపడి పని చేసే వారిని ఖచ్చితంగా గుర్తించి వారికి సరైన సమయంలో తప్పక సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. అందుకు మిర్చియార్డు డైరెక్టర్‌గా మల్లెమూడి సతీష్ నియామకమే చక్కని నిదర్శనమని స్పష్టం చేశారు. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చియార్డు)డైరెక్టర్‌గా నియమితులైన కొత్తపేటకు చెందిన మల్లెమూడి సతీష్‌కుమార్ అభినందన సభ అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో శనివారం జరిగింది. సోల్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు పాల్గొని సతీష్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకుని పార్టీ కోసం పని చేసిన కొత్తపేట సతీష్ మిర్చియార్డు డైరెక్టర్‌గా నియమితులవడం పట్ల సంపూర్ణ హర్షం ప్రకటించారు. ఈ అభినందన సభలో మేయర్ కావటి మనోహర్‌నాయుడు, గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు శ్రీవల్లి, బూసి రాజలత, ఈచంపాటి, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జాన్సీ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

దేశ ఖ్యాతి ప్రపంచానికి చాటిన రాజీవ్

విశాలాంధ్ర-గుంటూరు : దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశ నిర్మాణానికి యువత అవసరమని ఆనాడే ముందు చూపుతో ఆలోచన చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను తీసుకువచ్చిన మహామేధావి రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తితో నేటి పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది జగన్‌మోహన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్, నూనె పవన్ తేజా, అంబటి రత్తయ్య, జవహర్ బాబు, నాని, సయ్యద్ జాని గోల్డ్, సుధీర్ బాబు, షేక్ కరీమ్, మహమూద్, మల్లెల మోషే, రెహమాన్ అహ్మద్ బాషా, షేక్ గౌస్, బోడపాటి శ్రీను, షేక్ గౌసియ, రహమాతుల్లా, రాము, షేక్ రఫీ, ఉస్మాన్ పాషా సురేష్, పత్తిపాడు శ్రీను, బిల్లా సునీల్, జయరాం, జగదీష్, కిషోర్, నాగుల్ మిరా, రామకృష్ణ, జాబి తదితరులు పాల్గొన్నారు.

భక్తి, ముక్తిదాయకం 'శ్రీ మహాభాగవతం'

విశాలాంధ్ర-గుంటూరు : వ్యాస మహర్షి వ్రాసిన అష్టాదశ పురాణాలలో శ్రీ మహా భాగవతము ఉత్కృష్ట మైనదని, భక్తి, ముక్తి యోగ విశిష్టతను తెలియజేస్తుందని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రచారకులు తిరుప్పావై అమృత వర్షిని డాక్టర్ కోగంటి శ్రీ రంగనాయకి అన్నారు. ఆదివారం స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ పద్మావతి అమ్మవారి కల్యాణ వేదికపై డాక్టర్ మిక్కిలినేని రామకోటేశ్వరరావు రచించిన 'భాగవత కథామంజరి' పుస్తకావిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన గావించి సభకు అధ్యక్షత వహించగా భారత ధార్మిక పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ గ్రంధావిష్కరణ గావించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సరస్వత కళానిధి డాక్టర్ వెలుఓలు నాగరాజ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీ మహా భాగవతము 18 వేల శ్లోకాలతో 12 స్కందాలతో విరాజిల్లుతుందన్నారు. అవతార పురుషుడు శ్రీకృష్ణుని అవతారము, ఆయన లీలలు పారాయణం చేసే వారికి సకల మనోభీష్టాలు నెరవేరుతాయని మహాత్ముల నమ్మకమన్నారు. ఏవీకే సుజాత సభకు స్వాగతం పలికి వ్యాఖ్యతగా వ్యవహరించగా కార్యక్రమంలో డాక్టర్ సుఖవాసి మల్లికార్జున రాయ శాస్త్రి, నూతలపాటి తిరుపతయ్య, వడ్లమూడి రాజ్యలక్ష్మి చక్రపాణి, పలువురు కవులు, రచయితలు, రామ కోటేశ్వరరావు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం వలన పలువురు ప్రాణాలు కాపాడవచ్చునని అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు అన్నారు. పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వారోత్సవ వేడుకల్లో భాగంగా మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛంధ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ తెలుగు సినీపరిశ్రమలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందటంతో పాటూ సామాజిక బాధ్యతతో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా భారతరత్న ఇవ్వాలని కోరారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాల ద్వారా యువతను సేవా భావాల వైపు నడి పించారని కొనియాడారు. మేకల రవీంద్రబాబుతో పాటు చిరంజీవి అభిమానులు నీలం చలమయ్య, వెంకటేశ్వర్లు, బి.నాగరాజు, వైవీ యుగంధర్ తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు బత్తిన వెంకట్రావు, చెరుకూరి శ్రీహరి, వంగా శ్రీనివాసరావు, ఎస్‌బీఐ మాజీ మేనేజర్ పి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో చారిటీకై భరతనాట్య ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం చారిటీకై ఏర్పాటు చేసిన భరతనాట్యం నృత్య ప్రదర్శన కార్యక్రమం ఆకట్టుకుంది. అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న చాపిన్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రియ గుత్తా ఈ నాట్య ప్రదర్శన చేసింది. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు నిధులు సేకరించాలనే ఉద్దేశ్యంతో ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నృత్య ప్రదర్శన ద్వారా సేకరించిన నిధులను విజయవాడ గుణదలలోని విజయ మేరీ ఇంటిగ్రేటెడ్ బ్లైండ్ స్కూల్‌కు విరాళంగా అందజేయనున్నారు. ఈమె తన 6వ ఏట నుంచే న్యూజెర్సీలోని బాలాదేవి చంద్రశేఖర్ దగ్గర భరత నాట్యంలో శిక్షణ పొందుతున్నారు. ఆమె నృత్యం ద్వారా కథలు, భావోద్వేగాలను తెలియజేయగల సామర్థ్యమే కాకుండా గణితంలోనూ ఈమె దిట్ట. ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ శ్రియ గుత్తా ప్రయాణం, అంకితభావం, అభిరుచి ఇతర విద్యార్థులకు, ప్రతిభావంతులకు స్ఫూర్తిదాయకమన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే సదుద్దేశ్యంతో నృత్య ప్రదర్శనల ద్వారా నిధులు సేకరించడం గొప్ప పరిణామమన్నారు. కార్యక్రమంలో శ్రియ గుత్తా కుటుంబ సభ్యులు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంకృషి పురస్కార ప్రదానం

విశాలాంధ్ర, తెనాలి : పునాదిరాళ్ళతో సినీ రంగంలో కాలుమోపి స్వయం కృషితో నాలుగు దశాబ్దాలుగా తెలుగు చలనచిత్ర సీమలో మెగాస్టార్‌గా సుస్థిర స్థానం సంపాదించుకుని ప్రేక్షకుల మన్ననలు పొందిన చిరంజీవి పేరుతో పురస్కారం అందజేస్తున్న తస్నీరు శివశంకర్ అభినందనీయులని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తోటకూర వెంకట రమణారావు అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వంగవీటి రాధా రంగ స్మారక కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తస్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషి పురస్కార ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు మండలం చావలి గ్రామంలో శల్య వైద్య విధానంలో అతి తక్కువ ఖర్చుతో గత 35 సంవత్సరాలుగా విరిగిన ఎముకలకు వైద్యసేవలు అందిస్తున్న విష్ణుమొలకల కోటేశ్వరరావును ఘనంగా సత్కరించి స్వయంకృషి పురస్కారాన్ని ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమంలో దైవాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, పొన్నం విజయ్‌కుమార్, నాగినేని సురేష్ గోపి, పసుపులేటి రమాకాంత్, గోపిశెట్టి కృష్ణకాంత్, అన్నం రవి, కుంచె వెంకటగిరి, గోపాళం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సంపూర్ణ దాణా మిశ్రమం పంపిణీ

విశాలాంధ్ర-ఈపూరు : ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందజేస్తున్న సంపూర్ణ దాణా మిశ్రమాన్ని(టీఎంఆర్) మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం పశుసంవర్ధక శాఖ సంచాలకులు పయ్యావుల శ్రీనివాసమూర్తి లాంఛనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి రైతులందరూ సంపూర్ణ దాణా మిశ్రమం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని, దృఢ సంకల్పంతో ఇటువంటి పథకాలను అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు. మండలంలోని వనికుంట, ముప్పాళ్ళ, బొమ్మరాజు పల్లి, ఇనిమెళ్ళ, చిట్టాపురం తదితర గ్రామాలకు చెందిన 42 మంది రైతులకు రూ.650లు చొప్పున పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాణా వల్ల పశువులకు పాల ఉత్పత్తి మెరుగవటంతో పాటు శ్రేష్టమైన పాలు దిగుబడిగా లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాడి రైతులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్త్రీ శక్తి కార్యక్రమం

విశాలాంధ్ర-వినుకొండ: జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆదేశాలతో పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి కార్యక్రమం ఆదివారం పట్టణంలోని 22వ వార్డులో జరిగింది. ఈ సందర్భంగా వార్డులోని మహిళలు ఫరీద్బీ, ఖాసింబి పలువురు వార్డులో సిమెంట్ రోడ్డు లేదని, మురికి కాలువలు తీయడం లేదని, అసలు కాలువలె లేవని, పెరిగిన విద్యుత్ ఛార్జీల గురించి, వంట గ్యాస్ ధరల పెరుగుదల ఇంకా ఇతర సమస్యల గురించి చెప్పుకొని వాపోయారు. ఈ కార్యక్రమంలో సౌదాగర్ జానీ బాషా, నాగేశ్వర రావు, యహియ ఖాన్, షరీఫ్, నాగుర్, అల్లాబక్ష్, చవుడంమ, తెలుగు మహిళలు మన్నెం ఆదిలక్ష్మి, ముప్పుడి చౌడమ్మ, బొట్లగుంట లక్ష్మి, సీతమ్మ, పలువురు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ యూనియన్ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని మిర్చి యార్డు నందు, వినుకొండ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ యూనియన్ ఏకగ్రీవ కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా జరిగిందని ఆ సంఘ సభ్యుడు గుర్రం వెంకటేశ్వర్లు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మన్నం వెంకటేశ్వర్లు, నంబుల రాంబాబు, ఎండ్లూరి కిషోర్, వడ్లమూడి గోవిందరాజులు, అస్మల్లా ఖాన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. యూనియన్ అభివృద్ధి కొరకు ప్రతి కార్యవర్గ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని కోరారు. యూనియన్ అధ్యక్షులుగా గుర్రం వెంకటేశ్వర్లు, సెక్రటరీగా షేక్ బాజీ, ట్రెజరీగా గుగ్గిలం వీర రాఘవయ్య, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా దావులూరి మునయ్య, కార్యవర్గ సభ్యులు కారుమంచి ఖాదర్ వలి, కోట శ్రీనివాసరావు, రోడ్డ శ్రీనివాస్ రెడ్డి, గుంజి శ్రీనివాసరావు, లెక్కల నరసారెడ్డి, నాగిరెడ్డి, మిగతా కార్యవర్గ సభ్యులుగా మరికొందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వినుకొండ పట్టణానికి చెందిన 300 మంది రియల్ ఎస్టేట్ ఏజెంట్లు పాల్గొన్నారు.

కేంద్రానికి భయపడుతున్న అధికార ప్రతిపక్షాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమంపై కేంద్ర ప్రభుత్వాన్ని అధికార ప్రతిపక్షాలు ప్రశ్నించడానికి భయపడుతున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. సిఐటీయు రైతు సంఘ సమన్వయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. భువనగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై అనేక బారాలను మోపు తూ, కార్పొరేటర్లకు లాభాలు చేకూరుస్తున్నారని తెలిపారు. మతాల పేరుతో వచ్చి చూపెట్టి తన వైఫల్యాలను ప్రశ్నించకుండా మధ్య పెడుతున్నారని విమ ర్శించారు. రాబోయే ఎలక్షన్ లో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కె.వి.ఆర్ మోహన్ చంద్, గణపతి వెంకటేశ్వర్లు, దుర్గంపూడి చిన్న వెంకయ్య, చెన్నమ్మ పాల్గొన్నారు.

రాజీవ్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-అమరావతి : భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం అమరావతిలోని అమరలింగేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా గోపి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సాంకేతిక రంగంలో టెలికాం రంగంలో దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ముప్పర ఉదయ్ శంకర్, తెన్నలూరి గోపి, కటారి సురేంద్ర, షేక్ సైదా వలి, కట్ట బుజ్జి, గంటా తిరుపతిరావు, బలుసుపాటి గోపి, బొడ్డు గోపి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : స్వాతంత్ర్య దినోత్సవం రోజున హైదరాబాద్ నగర నడిబోడ్డున ఎల్‌బీ నగర్ పోలీసులు నల్లగొండ జిల్లా, దేవరకొండ మండలం, పడమటిపల్లి తండాకు చెందిన గిరిజన మహిళ వడ్ల లక్ష్మీ భర్త చనిపోవడంతో తన బిడ్డ పెండ్లి పత్రికలు దేవరకొండలో బంధువులకు ఇచ్చి తిరిగి హైదరాబాద్‌లోని తాను అద్దెకు ఉంటున్న ఇంటికి అర్ధరాత్రి కాలినడకన వస్తుండటంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్ళి థర్డ్ డిగ్రీ ఉపయోగించి, చిత్రహింసలకు గురిచేశారని డీబీఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె మధుసూధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే ఎల్‌బీ నగర్ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వడ్డెరలకు సీట్లు కేటాయించిన పార్టీకే మద్దతు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ అయితే వడ్డెర సామాజిక వర్గానికి రెండు ఎంపీ సీట్లు, 6 ఎమ్మెల్యే సీట్లు ఇస్తుందో ఆ పార్టీకే తమ పూర్తి మద్దతు తెలుపుతామని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు ప్రేమరాజు అన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం ఉదయం వడ్డెరల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్యను ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వడ్డెరలను గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు చల్లా పుల్లారావు, దేవళ్ళ వెంకట్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం..

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అగ్నిపథ్ పథకం ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, కల్నల్ పునీత్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో పల్నాడు జిల్లా యంత్రాంగం ఆర్మీ రిక్రూట్ మెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియ కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేశారు. శనివారం రాత్రికే పలు జిల్లాల నుంచి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున స్టేడియంకు తరలివచ్చారు. అభ్యర్థులకు పట్టణంలోని ఎస్.ఎస్.ఎన్ కళాశాల బాయ్స్ వసతి గృహంలో వసతులను కల్పించారు. ఆదివారం తెల్లవారు జామున స్టేడియంకు చేరుకున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు కల్నల్ పునీత్‌ని కలుసుకొని ఎంపిక చేసిన అభ్యర్థులకు పరుగు పందెం పోటీని జెండాను ఊపి ప్రారంభించారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ద్వారా ఉద్యోగాలను సాధించబోతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. తొలిసారిగా పల్నాడు జిల్లాలో ప్రవేశ పెట్టిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసి, ఉద్యోగ అర్హతలు సాధించాలని, మానసికంగా, శారీరకంగా దృఢంగా పోటీలో నిలబడి గెలుపొందాలని, కోరుతూ యువతలో భరోసా నింపారు. పోటీలో పాల్గొంటున్న నిరుద్యోగ యువతకు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లు యువతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్మీ రిక్రూట్ మెంట్ అధికారులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులుగా జానీ బాష

విశాలాంధ్ర-మాచర్ల: నూర్ భాషా నాయకులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాజావలి అన్నారు. ఆదివారం పట్టణంలోని మెడికల్ హాల్లో జరిగిన ఆ సంఘం నాయకుల సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. మహమ్మద్ ఖాజావలి మాట్లాడుతూ నూర్ భాషా సంఘస్తులంతా రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా మైనార్టీలు ఉంటే అందులో 30 శాతానికి పైగా నూరు బాషాలున్నారన్నారు. అన్ని సంఘాల మాదిరిగా నూర్ భాషా సంఘం నాయకులు కూడా చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే నూర్ బాషా లు రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు సాధ్యపడుతుందన్నారు. నూర్ భాషాలను ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకులుగానే చూస్తున్నాయని, ఇప్పటికైనా నూర్ భాషాలంతా ఏకమై చైతన్యంతో అభివృద్ధి చెందినందుకు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పల్నాడు జిల్లా అధ్యక్షులు, సెక్రటరీలుగా షేక్ జానీ భాష(మార్బుల్ జానీ), షేక్ ఖాసిం సైదా లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మార్బుల్ జానీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పల్నాడు జిల్లా బాధ్యతలు అప్పజెప్పిన ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులకు, సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అందుకున్న బాధ్యతలు ప్రకారం సంఘ బలోపేతానికి పాటుపడుతూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజావలి, గుంటూరు నగర అధ్యక్షులు ఆదాం షఫీ, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి నాగూర్ వలి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె బాదన్ బాయి, పల్నాడు జిల్లా మీడియా కార్యదర్శి పల్నాడు టీవీ జానీ, యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సలీమ్, మాచర్ల నూర్ భాషా సంఘం అధ్యక్షులు సైదు మస్తాన్, సెక్రటరీ అబ్దుల్ షఫీ, నాసర్ వలి, కిరణ్ టైలర్, యాసిన్, యస్ కె సైదా, జబ్బారు, హుస్సేను, మదీన్, మాచర్ల పట్టణ నూర్ భాషా సంఘం నాయకులు పాల్గొన్నారు.

జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణ పరిధిలోని ఇస్సపాలెం శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం జీర్ణోదరణ పనులను త్వరితగతిని పూర్తిచేసి భక్తులకు అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేవాలయంలో చేపడుతున్న అమ్మవారి బాలాలయం పనులకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా దేవాలయ జీర్ణోదరణకు ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు గోపి 5 లక్షల రూపాయలు విరాళం చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అందజేశారు. ఒక కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు. ఈవో, సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : అమరావతి-తుళ్లూరు డబుల్ లైన్ రోడ్డు పనుల్లో భాగంగా రూ.44 కోట్లతో నిర్మిస్తున్న పెదమద్దూరు హైలెవల్ బ్రిడ్జి పనులను స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆదివారం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం కోసం 4 పిల్లర్లు పూర్తి కాగా.. ఐదో పిల్లర్ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పల్నాడు, గుంటూరు జిల్లాల్లో యువగళం పాదయాత్రను గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా యువత, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యువగళం పాదయాత్రను విజయవంతం చేసారని జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ సామాన్యులు, పారిశ్రామిక, రైతాంగ, కార్మిక, అమరావతి భూమిలిచ్చిన రైతులను, పేద బడుగు బలహీన వర్గాలను కలసి సమస్యలు తెలుసుకుంటూ లోకేష్ పాదయాత్ర చేయడం విశేషంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను పాదయాత్ర ద్వారా చూపారు. పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ యువగళం పాదయాత్ర వీడ్కోలు పలకడానికి 2లక్షల మంది ప్రజలు రావడం చూస్తే టీడీపీ విజయం ఖాయమని అనిపిస్తుంది. నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర ప్రభంజనం సృష్టించి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిందన్నారు. కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, గుంటుపల్లి శేషగిరిరావు, దామచర్ల శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్తాం

విశాలాంధ్ర-గుంటూరు : భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్ బాబు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీలో మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ మాట్లాడుతూ యువత కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు నీలం జయరాం ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలో పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్టా జవహర్ బాబు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళతామని అన్నారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కమిటీ సభ్యులు జగదీష్, జయరాం, పశ్చిమ అధ్యక్షులు మహమూద్, మహేష్, లీగల్ సేల్ సుధీర్, నరేంద్ర, కిరణ్, పవన్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యనిషేధంపై మహిళల్ని మోసం చేసిన సీఎం

విశాలాంధ్ర-నరసరావుపేట: జొన్నలగడ్డ గ్రామంలో టిడిపి ఇంఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో ఆదివారం భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిండబాబు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను మరియు మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు. తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఏడాదికి 15000 రూపాయలు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం. ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడని యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలని జగన్ కోరుకుంటున్నాడని, తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం ఉద్యోగం వచ్చేవరకు యువగళం నిధి కింద నెలకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకోవైపు రైతుల్ని ఆదుకోపోగా మోటార్లకు మీటర్లు పెడుతున్నారు రైతుల బాధలు చూసాము. టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ గ్రామ నాయకులు, కార్యకర్తలు, ఐటీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

'ఇండియన్ డెంటల్ హాస్పిటల్' ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆర్థోడాంటిస్ట్ డాక్టర్ ఎస్ఎం సోహైల్, ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ జరీఫా తబాసమ్‌ల ఆధ్వర్యంలో స్థానిక కొరిటిపాడు గాంధీ బొమ్మ సెంటర్‌లో అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌తో నెలకొల్పిన 'ఇండియన్ డెంటల్ హాస్పిటల్‌'ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ ఆదివారం ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణంలో నూతన హంగులతో సిద్ధం చేసిన రూమ్‌లను ఆయన కలియతిరిగి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గిరిధర్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో కూడిన ఇండియన్ డెంటల్ హాస్పిటల్‌ను కొరిటిపాడు సెంటర్‌లో నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైద్య, విద్య పరంగా పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలకు తోడుగా ప్రైవేట్ డాక్టర్లు కూడా తమవంతు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ హాస్పిటల్‌లో దంత సేవలే కాకుండా హెయిర్, చర్మ సంబంధిత సేవలు కూడా అందుబాటులో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు ఎస్ఎం జియావుద్దీన్, డిప్యూటీ మేయర్ షేక్.సజీల, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, స్థానిక కార్పొరేటర్ వంగల హేమలత వలి వీరారెడ్డి, పట్టణంలోని డాక్టర్లు విచ్చేసి ఇండియన్ డెంటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సానుకూల దృక్పథం అలవరచుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని విద్యార్థి దశ నుంచే అలవరచుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ప్రియా చౌదరి అన్నారు. ఆదివారం కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని ఆర్ అండ్ డీ హాలులో నిర్వహించిన మానసిక వికాస తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయిన ఆమె మొదటి, రెండవ సంవత్సరం బీటెక్ చదువుతున్న బాలికలకు ప్రత్యేక అవగాహనా తరగతులను నిర్వహించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతీఒక్కరూ ప్రత్యేకమైన లక్ష్యాలను ఏర్పరచుకుని తల్లిదండ్రులు ఆనందపడేలా జీవితంలో ఎదగాలని అన్నారు. అనంతరం ఆమె వర్సిటీలోని మానసిక నిపుణులకు తరగతులను నిర్వహించారు. మహిళా అభివృద్ధి సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ కేఎల్‌యూ చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ, కార్యదర్శి కోనేరు శివకాంచనలత సహకారంతో విద్యార్థులకు ఈ విధమైన అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, కోఆర్డినేటర్ శివగంగప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పడి హనుమంతరావు, పూర్వవిద్యార్థుల అసిస్టెంట్ డైరెక్టర్, మహిళా అభివృద్ధి సెల్ కో కన్వీనర్ డాక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.

నాగభూషణం, నరసింహారావు వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ చిమ్మని నాగభూషణం, కామ్రేడ్ అందే నరసింహారావు వర్ధంతి సభ ఆదివారం వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లోని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తూరి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అందే నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. చిమ్మన నాగభూషణం చిత్రపటానికి రంగిశెట్టి కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యల పట్ల చేనేత పరిశ్రమ సంక్షోభం నుంచి రక్షించాలని అనేక ఉద్యమాలు చేసి వాటి పరిష్కారం కోసం వారు అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. తమ జీవితాలను తమ కుటుంబాలను కూడా లెక్కచేయకుండా ప్రజా శ్రేయస్సు, కార్మికుల శ్రేయస్సు చేనేత పరిశ్రమ శ్రేయస్సు కోరి తమ తుది శ్వాస విడిచే వరకు చిమ్మన నాగభూషణం, అందే నరసింహారావు పోరాటం చేశారన్నారు. అంతేగాక ప్రతిరోజు మగ్గం షెడ్లకు వెళ్లి వాటిని పరిశీలించి సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కార దిశగా కృషి చేసే వారిని అన్నారు. ఆదర్శవంతులుగా ఉన్న వారి అడుగుజాడల్లో నేటి నాయకులు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వరరావు, దొడ్డి ఈశ్వరరావు, జాలాది జాన్ బాబు, గజవల్లి వెంకటకృష్ణ, బత్తుల గిరి, రాఘవరపు అజయ్ గోస్, గోలి వెంకటేశ్వరరావు, అందే శ్రీనివాసమూర్తి, సింహాద్రి వెంకటేశ్వరరావు, వంగర ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, నందం సుబ్రహ్మణ్యం, బండి నాగేంద్రం, గంజి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షీణిస్తున్న పారిశుద్ధ్యం..

- పెరుగుతున్న జ్వరపీడితులు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-రాజుపాలెం : మండలంలోని న్యూ బోధనం గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగి గ్రామస్థులు టైపాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు గురవుతున్నారు. జ్వర పీడితులతో ప్రతిరోజు పదుల సంఖ్యలో రోగులు వైద్యం పొందుతున్నారు. ఇంత మంది అనారోగ్యం పాలవుతున్నా పంచాయతీ అధికారులు మాత్రం పారిశుధ్యంపై చర్యలు తీసుకోకపోవటంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో గ్రామంలో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి మురికి కుపాలుగా మారి దోమలకు ఆవాస యోగ్యంగా మారాయి. వర్షం తగ్గినా రోడ్లపై మురుగునీరుపోయే మార్గం లేకపోవటంతో వివిధ రకాల వ్యాధులను కలిగించే దోమలు విపరీతంగా పెరిగాయి. చీకటి పడితే చాలు దోమల దాడి ఎక్కువగా ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు. దీంతో గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు వ్యాపిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించకపోవటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ డాక్టర్ల వద్దకు వైద్యం కోసం వెళ్తే టెస్టులు పేరుతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు హెల్త్ అధికారులు గ్రామాలపై దృష్టిసారించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రపంచ శాంతికి హేతువాద దృక్పథమే శరణ్యం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రపంచ శాంతికి హేతువాద, మానవ వాద దృక్పథమే శరణ్యమని భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ అన్నారు. నేడు ప్రపంచంలో అశాంతికి కులం, మతం, సామ్రాజ్య వాద దృక్పథాలు కారణమని అన్నారు. పల్నాడు జిల్లా హేతువాద సంఘం ప్రథమ మహాసభ ఆదివారం చిలకలూరిపేట లోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూల్ లో జరిగింది. సభలో నిత్య జీవితంలో మూఢ విశ్వాసాలు అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం సహాయ కార్యదర్శి సింహాద్రి యలమందారెడ్డి, హేతుబద్ధ ఆలోచన అనే అంశంపై అమరావతి హేతువాద సంఘం అధ్యక్షుడు రేజేటి వెంకటేశ్వర్లు, విశ్వ తత్వం-పరిణామం అనే అంశంపై మేడూరి సత్యనారాయణ, హేతుబద్ధ ఆలోచన ఆవశ్యకత అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి ప్రసంగించారు. అనంతరం మేడూరి సత్యనారాయణ రచించిన మానవుడు-మానవత్వం అనే గ్రంధాన్ని ఆలూరి ప్రఫుల్ల చంద్ర ఆవిష్కరించారు. అనంతరం పల్నాడు హేతువాద సంఘం అధ్యక్షుడిగా మేడూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కామేపల్లి రామారావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ చిన మస్తాన్, మరో పదిమంది కార్యవర్గ సభ్యుల పల్నాడు జిల్లా హేతువాద సంఘం కమిటీ ఏర్పాటు చేశారు.

మృతుడి కుటుంబానికి కొమ్మాలపాటి సాయం

విశాలాంధ్ర-పెదకూరపాడు : తెలుగుదేశం పార్టీ జెండా మోస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. అనారోగ్యం సమస్యలతో బాధపడుతూ మృత్యువాత పడిన మండల పరిధిలోని పాటిబండ్ల ఎస్సీ కాలనీకి చెందిన ప్రత్తిపాటి బసవయ్య(48) మృతి వార్త జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ ద్వారా తెలుసుకున్న కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం ఆ కుటుంబానికి పాటిబండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు ఏరువ బాలిరెడ్డి, పాటిబండ్ల శివయ్య, సయ్యద్ సుభాని, మాబు, నీసు రమేష్, పాటిబండ్ల రాజరత్నం, పాటిబండ్ల జోసెఫ్ చేతుల మీదుగా రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ చరవాణిలో మాట్లాడి మృతికి కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఆలయంలో శ్రావణమాస పూజలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో గల హైవే రోడ్డు పక్కన గల శ్రీ పోలేరమ్మ ఆలయంలో ఆదివారం శ్రావణమాస పూజలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కొందరు మహిళలు ఆలయ ఆవరణలో పొంగళ్ళుచేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిసి, సాగర్ జలాశయాలు నిండి, పంట పొలాలకు సాగునీరు వచ్చి, పంటలు బాగా పండించి తమను ఆదుకోవాలని గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదములు పంపిణీ చేశారు.

సీఐ సమిముల్లాకు సత్కారం

విశాలాంధ్ర-మాచర్ల: విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరిస్తూ ఆగస్టు 15న పౌరసరఫరాల శాఖామాత్యులు కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న మాచర్ల రూరల్ సిఐ షేక్ సమీముల్లా ను ఏపీయూడబ్ల్యూజే నాయకులు బాలబోయిన పాపారావు, పఠాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబు, బూతుకూరి రామచంద్రారెడ్డి, కౌన్సిలర్ రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆదివారం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సమీముల్లా మాట్లాడుతూ నిష్పక్షపాతంగా డ్యూటీ నిర్వహించటం తన బాధ్యత అని, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకోవటం సంతోషంగా ఉందన్నారు.

పుల్లయ్యను పరామర్శించిన బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: అనారోగ్యంతో బాధపడుతున్న వీపీసౌత్ విలేకరి గొల్లా పుల్లయ్యను మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అధైర్య పడొద్దని అండగా ఉంటానన్నారు. పుల్లయ్య ఆరోగ్య సమాచారం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గుంటూరులోని ప్రయివేటు వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేరేటి వీరాస్వామి, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, స్వామి నాయక్, మధు, కుమార్, శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి సైదారావు, సిద్దయ్య, బాబుఖాన్, రాంసింగ్, రమావత్ రాజ్ కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: బాల్య వివాహాలు చట్ట రీత్య నేరమని75 తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి స్వర్ణకుమారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కిషోర్ బాలికల తల్లిదండ్రులు బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులోని వివాహాలు చేసినట్లయితే భవిష్యత్తులో వారికి అవగాహన లేక అనేక ఇబ్బందులకు గురవుతారని ఆమె అన్నారు. ఈనాటి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆడపిల్లలకు చదువుకునేందుకు కోట్లాది రూపాయలు ఇచ్చి విద్యకు ఖర్చు పెడుతుందని అన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉండేవిధంగా కిషోర్ బాలికలు ఇబ్బందులు గురవుతారని, మేజర్ అయిన తర్వాతే వివాహాలు చేయాలని ఎవరైనా చట్టరీత్యా వ్యతిరేకంగా బాల్య వివాహాలు చేసినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

కాశయ్యను పరామర్శించిన వేమారెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకొని డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద ఉన్న సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను ఆదివారం వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, మేకా అంజిరెడ్డి, యు.కళ్యాణ్‌లు కాశయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కాశయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కాశయ్యను పరామర్శించిన జమాత్ సభ్యులు

కంచర్ల కాశయ్యని మంగళగిరి జమాత్ సభ్యులు(ముస్లిం సోదరులు) పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మంగళగిరి జేఏసీ కన్వీనర్ మహమ్మద్ యూసఫ్, బాబు, మహమ్మద్ అజీమ్, రషీద్, దౌల ఉన్నారు.

వడ్డెర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అద్దంకి : వడియరాజులకు ఎస్టీ సాధన కోసం,సకల జీవన రంగాలలో సామాజిక అభివృద్ధి కోసం ఈనెల 27న ఒంగోలులో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన వడ్డెర మహాసభను జయప్రదం చేయాలని వడ్డెర సంఘం నాయకులు 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు వడ్డెర సోదరులకు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం మహాసభ కరపత్రాలను అద్దంకిలో ఆవిష్కరించారు.మహాసభకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం,వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవెళ్ల రేవతి,వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీశైలం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తన్నీరు ధర్మరాజు హాజరవుతున్నట్లు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎస్.ఆర్.అండ్.పీ.ఎం. హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా చీరాలలోని కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి 25 కిలోల బియ్యం,నిత్యావసర వస్తువులు వితరణ చేశారు.వాకర్ ఎన్.వి.సుబ్బారావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు సహాయం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, చింతా అప్పారావు, శీరాం రమేష్, చింతా రమేష్, గుర్రం బదిరి, యం.యస్, చారుగుళ్ళ ప్రసాద్, పూర్ణచంద్రరావు, సుబ్బారావు, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంఛార్జి ఎం.ఎం.కొండయ్య ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ పరిధిలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. గ్రామ బొడ్డురాయి కూడలి నుండి ఇంటింటికి తిరుగుతూ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే మహిళల అభ్యున్నతి,అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌతరపు జనార్ధన్ రావు, గంజి పురుషోత్తం, శ్రీనివాస తేజ, గోలి దుర్గ ప్రసాద్, రజని, కవిత, శివ నాగమల్లేశ్వరి, లావణ్య, దుర్గా మల్లేశ్వరి, దేవన విజయలక్ష్మి, సుజాత, పడవల లలిత, నారాయణమ్మ, షేక్ పర్వానా, రాజేశ్వరి, కాళిదాస్, షేక్ లాల్ అహ్మద్, ప్రసాద్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73వ జయంతి పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంట అంజిబాబు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అంజిబాబు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ లాంటి మంచి మనుషులు అరుదుగా ఉంటారని ఆయన తెలిపారు. ఆయన ప్రధానిగా ఉన్నా సమయంలో దేశానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మనం వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికలలో ప్రధానిగా రాహుల్ గాంధీని కూర్చో పెట్టడానికి తమ వంతుగా ప్రయత్నం చేస్తానని అంజిబాబు తెలిపారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పటాన్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, మహిళ అధ్యక్షురాలు దండు రేణుక, దోనేపూడి రవి పాల్గొన్నారు.

28న ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విసికె పార్టీ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్కరణ సభ ధూమ్ ధామ్ కళావాహిని ఆధ్వర్యంలో ఈ నెల 28వ తారీఖున గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 3 గంటలకు గద్దర్ సంస్కరణ సభ ఏర్పాటు చేస్తున్నామని విసికె పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగులగడ్డ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ రమాబాయి విగ్రహాల సంస్కరణ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సలగల చంటిబాబు, తురుమెళ్ళ అమ్మేశ్వరరావు, సలగల ఎలీషా, నల్లపు నీలంబ్రం, నర్రా గోపి,తదితరులు పాల్గొన్నారు.

టెంట్ హౌస్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - దర్శి: దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో డి.వి.ఎస్ నగర్‌కు సమీపంలో ఒక టెంట్ హౌస్‌లో ఆదివారం ఉదయం 5గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించింది. అందులో ఉన్నటువంటి పోతం శెట్టి ప్రసాద్ మంటలో చిక్కుకొని శరీరంలో ఎక్కువ భాగం కాలిపోయింది. దర్శి అగ్ని మపక సిబ్బంది మంటలను ఆర్పి క్షత గాత్రుడిని 108వాహనంలో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

సీపీఐ బస్సు యాత్ర జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి నినాదంతో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తిరుపతి నుండి విశాఖ వరకు ఈనెల 17నుంచి సెప్టెంబర్ 8వరకు తలపెట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ సీపీఐ విస్తృత కార్యవర్గ సమావేశం ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తన్నీరు శింగరకొండ మాట్లాడుతూ సీపీఐ బస్సు యాత్ర ఈనెల 28న అద్దంకి నియోజకవర్గంలో ఉంటుందని పట్టణంలో ఉదయం 10 గంటలకు జరపబోయే రోడ్‌షోకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు ప్రజలందరూ హాజరై బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు నక్కా ఆంజనేయులు, సీపీఐ సీనియర్ నాయకులు కెవిఎల్‌డి, ప్రసాద్, అద్దంకి నాగేశ్వరరావు, వల్లెపు నరశింహం, ముస్తాఫా, మేకల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్
ఐక్యవేదిక సహకారం

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని ఆటోనగర్ సమీపంలో నివాసం ఉంటున్న నిరుపేదలు కొండా నాగార్జున భార్య అంకమ్మలకు ముగ్గురు పిల్లలు కాగా ఇద్దరు పిల్లలు అంగవైకల్యంతో జన్మిం చారు. ఇటీవల ఇక బాలుడు మరణిం చాడు. భర్త నాగార్జున అనారోగ్యంతో మంచంలో ఉంటున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఏపి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీస్ ఐక్యవేదిక నాయకులు ఆకుటుంబానికి దాతల సహకారంతో ఆదివారం పేద కుటంబానికి 50 కిలోలు బియ్యం, రూ.4200తో నిత్యావసర సరుకులు, రూ 16,800 నగదును ఆర్థికసాయం అందజేశారు. కార్య క్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు, 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, ఐక్యవేదిక నాయకులు చెన్ను పల్లి నాగేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ, కొమ్మాలపాటి బుజ్జి, జ్యోతి డేవిడ్, మంచు హనుమంతరావు, బండారు చంటిబాబు, కుమారి, మంగమ్మ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలందరూ ఆన్‌లైన్ మోసాలు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు.ఆన్‌లైన్లో పార్ట్ టైమ్ ఉద్యోగాల ఆశచూపి సైబర్ నేరగాళ్లు ప్రజలకు టోకరా వేస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలిన్నారు. చిన్న టాస్కులు ఇచ్చి కొద్దిపాటి నగదును చెల్లించి సైబర్ నేరగాళ్లు వల వేస్తారని తెలిపారు.ఈ క్రమంలోనే చీరాల నియోజక వర్గంలోని వేటపాలెంకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీరు 10 లక్షల రూపాయలు, టూ టౌన్ పరిధిలో లెక్చరర్ 30 లక్షల రూపాయలు పోగొట్టుకున్నారన్నారు. ఇటువంటి నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - బల్లికురవ : నేడు మండల కేంద్రమైన బల్లికురవ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రమీజు అహ్మద్ తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు 60 సంవత్సరాలు దాటిన వారికి కంటి వైద్యులు ఎల్లారెడ్డి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.శుక్లములో ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు.ఆపరేషన్లు అవసరమైనవారిని ఈనెల 24వ తేదీన శంకర్ హాస్పిటల్ పెదకాకాని నందు కంటి శుక్లములకు ఆపరేషన్లు చేస్తారన్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.కంటి పరీక్షలకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు తీసుకురావాలన్నారు.

టీడీపీతోనే మహిళల అభ్యున్నతి

- పార్లమెంట్ నాయకురాలు పల్లం సరోజిని

విశాలాంధ్ర - బాపట్ల రూరల్: తెలుగుదేశంపార్టీతోనే మహిళా అభ్యున్నతి సాధ్యమని పార్లమెంట్ మహిళా నాయకురాలు పల్లం సరోజిని తెలిపారు. బాపట్ల మండలంలోని పిన్నిబోయినవారిపాలెంలో ఆదివారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోలో భాగంగా మహాశక్తి కార్ క్యాంపైన్ ప్రోగ్రాం నిర్వహించారు. సరోజిని మాట్లాడుతూ టిడిపి మహానాడులో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 అందిస్తామని 19 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి ఆడపిల్లని కింద నెలకు 1500 రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేస్తారన్నారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు క్యాష్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలందరికీ టిక్కెట్టు లేని ప్రయాణ సౌకర్యం కలిగిస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాల అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకులు హైమవతి, కాగిత నాగభూషణం కుమారి, సంధ్య, గ్రామ పార్టీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ఏఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంటరానితన నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత బహుజన యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ బాపట్ల పట్టణంలోని పూర్ణా ప్యాలస్ నందు ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చార్వాక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది టీ.జే.జి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో తొలుత చార్వాక మాట్లాడుతూ ప్రజా వాగ్గేయకారుడు, పీడిత ప్రజల గొంతుక గద్దర్ భౌతికంగా మనల్ని వీడినా తూటాలాంటి ఆయన పాట పీడిత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటుందన్నారు.ఆధిపత్య కులాల దూకుడు పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజన శ్రామిక ప్రజల విముక్తి కోసం గద్దర్ తన ఆట పాట ద్వారా విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ప్రజా గాయకుడు రమణ బృందం పాడిన గద్దర్ పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజం బాబు, యానాది హక్కుల సంఘం నాయకుడు తిరువీధుల శంకర్ ప్రసాద్, సిపిఐ డెమొక్రసీ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి మేకల ప్రసాద్, పఠాన్ రాజేష్ ముస్లిం మైనార్టీ నాయకులు, భాస్కర్ గౌడ్, మోహన్ కుమార్ ధర్మ ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు, దుడ్డు జాన్ ప్రసన్న బాబు, బిఎస్పీ కోటేశ్వరరావు విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ నాగరాజుకు బండి రాజన్‌బాబు అవార్డు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి విజయవాడ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి నిర్వహించిన ఛాయాచిత్ర పోటీలో జిల్లాలోని బాపట్ల మండలం ముత్తాయపాలెంకు చెందిన వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పి.వి.యస్. నాగరాజు తీసిన బ్యూటిఫుల్ నేచర్ అనే ఛాయాచిత్రానికి బండి రాజన్ బాబు మెమోరియల్ అవార్డ్ వచ్చింది. పింగళి వెంకయ్య రోటరీ ప్లాటినం జూబ్లీ సెంటర్ ఆడిటోరియం గుణదల విజయవాడలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ సహకార మార్కెటింగ్ శాఖల సలహాదారు బత్తుల బ్రంహానంద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ 6వ బెటాలియన్ కమాండెంట్ కెవియస్‌వి.సుబ్బారెడ్డి ఐ.పిఎస్ చేతుల మీదగా నాగరాజు అందుకున్నారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి ప్రధాన కార్యదర్శి కానాల సుదాకర్ రెడ్డి సహాయ కార్యదర్శి తుమ్మలపల్లి వీరభద్రరావు వైస్ ప్రెసిడెంట్ శంఖం సురేష్ ఉభయ రాష్ట్రాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.అవార్డు వచ్చిన సంధర్భంగా బాపట్ల ఫోటోగ్రాఫర్స్ నాగరాజును అభినందించారు.

జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికొదిలేసి సహజ వనరులను దోచుకుంటున్న జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, ప్రజలు ఓట్లు తనకు వెయ్యరని నిర్ధారించుకొని భారీగా ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని అర్హులైన ఒక్క ఓటును కూడా తీయనిచ్చే ప్రశక్తే లేదని,అక్రమంగా తప్పు చేయాలంటే, ఎవరైనా భయపడేలా ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తామని, అక్రమాలకు పాల్పడిన ఎవ్వరిని వదిలే ప్రసక్తేలేదని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పర్చూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుండి దోపిడీకి తెరలేపారని ఇసుకను సంవత్సరంపాటు దొరకకుండా చేసి భావన నిర్మాణ కార్మికులకు రోడ్డున పడేశారని విమర్శించారు.ప్రభుత్వమే మద్యం దుకాణాలు తెరచి తమ సొంత బ్రాండ్లను అధిక ధరకు విక్రయిస్తూ కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.చివరకు గంజాయి, డ్రగ్స్,కొకైన్ వంటి విష పదార్థాల వ్యాపారం నిర్వహిస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజలు పూర్తి వ్యతిరేకతను గమనించిన జగన్ రెడ్డి ప్రజల ఓట్లతో తిరిగి అధికారంలోకి రాలేమని భావించి రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు భారీ కుట్రకు తెరలేపారన్నారు.పర్చూరు నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని గత మూడు నెలలుగా ప్రచారం చేసి నేడు 10వేల ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు.ఒక వ్యక్తి ఫారం 7లు తమ ఫోన్ నెంబర్‌తో కేవలం 5 మాత్రమే దరఖాస్తు చేయాలని కానీ ప్రస్తుతం ఒకే వ్యక్తి వందల సంఖ్యలో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు.ఈ సంఖ్య ఇంకా పెరిగి మరో రెండు రోజుల్లో పెరిగే అవకాశం ఉందని పోలీసులే బిఎల్వోలతో దరఖాస్తు చేయించడం దారుణమన్నారు.

- అధికార కుట్రలను తిప్పి కొడతాం

గత నెలరోజులుగా జరుగుతున్న వైసిపి కుట్రల పట్ల తాను అప్రమత్తంగానే ఉన్నానని ఇప్పటికే రెండుసార్లు పూర్తి ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖరాసి ఫోన్లో వివరించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండి తీరుతుందని దీనికోసం ప్రజల పక్షాన పోరాటానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే బ్రహ్మాస్త్రమని మంచి నాయకులకు అండగా ఉండేందుకు, దుర్మార్గ నాయకులకు బుద్ధి చెప్పేందుకు ప్రజలకు ఓటు హక్కే ఆయుధం అన్నారు. అటువంటి ఓటు హక్కు వైసిపి కుట్రలతో ప్రమాదంలో పడిందన్నారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు ఓటర్లు అప్రమత్తంగా ఉండి సరైన ధృవపత్రాలతో కుట్రలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికల్లో టిడిపి అఖండ విజయానికి కృషిచేసి చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.పర్చూరు నుండి టిడిపికి 25వేల మెజార్టీతో పసుపు జెండాను ఎగరేద్దా మని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఓటర్ల తొలగింపులో అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పక తప్పదన్నారు.రూల్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటివారి కైనా శిక్ష తప్పదని అర్హులకోటలో తొలగించకుండా ఎక్కడికైనా వెళ్తామని వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఇంతటి దుర్మార్గపు ఘటన దేశ చరిత్రలో లేదన్నారు. న్యాయపరంగా పోరాటం చేస్తాం నిబంధన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకునే వరకు వెనకడుగు వేసేదేలేదన్నారు.తొలుత ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల టిడిపి ఇంచార్జ్ యం. కొండయ్య, మండల పార్టీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, పోద వీరయ్య, నాయుడు హనుమంతరావు, షేక్ శంషుద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

అమ్మ ఆశ్రమం నూతన భవనం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - మార్టూరు : అమ్మ ఆశ్రమం నూతన భవనం ప్రారం భోత్సవం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, హార్టికల్చర్ జెడి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పావులూరి హను మంతరావు ప్రారంభించారు. మూడున్నర సంవత్స రాలుగా వృద్ధులకు నిరంతరం అన్నదానం జరిపిస్తున్న అమ్మ ఆశ్రమం దాతల సహాయంతో వారి వసతి కొరకు నిర్మిస్తున్న ఈ భవనాన్ని ప్రారంభి ంచడం నాకెంతో గర్వకారణం అని శాసనసభ్యులు రవికుమార్ అన్నారు. దీనికి సహాయాన్ని అందించిన దాతలు నిర్వహిస్తున్న అధ్యక్షులు గుంటుపల్లి చెందును అభినందించారు పావులూరు హనుమంతరావు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న అధ్యక్షులు చందును అభినందిస్తూ ఆశ్రమానికి 50 వేల రూపాయలు విరాళాన్ని ఆశ్రమ నిర్వాహకులు చందు విజయలక్ష్మి దంపతులకు అందించారు. ఆదివారం కొండ్రగుంట జయబాబు కుమారుడు సుజిత్ భవ్య వివాహ వార్షికోత్సవం సందర్భ ంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండగుంట లక్ష్మీనారాయణ చల్లగుండ్ల కృష్ణ జాస్తి శ్రీ రంగనాయకులు అసిస్ట్ సూర్యనారాయణ మచ్చా అనంతాచారి(బాబు) దాతలు పాల్గొన్నారు. 50 వేల రూపాయలు సహాయాన్ని అందజేసిన హనుమంతరావు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు దాతల సహాయంతోటి ఆశ్రమం నడుస్తుందని ఇలాంటి దాతలు ఉండబట్టే ఈ భవనాన్ని నిర్మించగలిగామని దాతలు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఫైబర్ బోటు ప్రమాదంలో ముగ్గురు గల్లంతు

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఫైబర్ బోటు మునిగి ముగ్గురు గల్లంతవగా ఒకరు ప్రాణాలతో బయటపడిన విషాద సంఘటన ఆదివారం నిజాంపట్నం హార్బర్ సమీపంలో జరిగింది.నిజాంపట్నం ఎస్.ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా నాగాయలంక మండలం ఏల్చేటి దిబ్బ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ సోంబాబు అతని భార్య పిల్లలతో కలిసి అతనికి ఉన్న బోటులో శనివారం సముద్రంలోకి వేటకు బయలుదేరారు.రాత్రంతా వేట చేసుకుని వచ్చిన మత్స్య సంపదను అమ్ముకునే నిమిత్తం నిజాంపట్నం హార్బర్‌కు వస్తున్న క్రమంలో సముద్రం నుండి హార్బర్‌కు వచ్చే మార్గంలో మొగ దగ్గర ఒక్కసారిగా పెద్ద అలలు రావటంతో బోటు అదుపుతప్పి అక్కడ ఉన్న రాళ్లకు గుద్దుకుని తిరగబడింది.దీంతో బోటులో ఉన్న నలుగురు నీటిలో పడిపోయారు. సోంబాబు ఈత కొట్టుకుంటూ ప్రాణాలతో ఒడ్డుకు చేరుకోగా అతని భార్య అయిన సాయి వర్ధిక (25), పిల్లలు తనీష్ కుమార్ (7), తరుణేశ్వర్ (11 నెలల బాబు) నీటిలో పడి గల్లంతయ్యారు.ఇప్పటివరకు గల్లంతయిన వారి ఆచూకీ తెలియలేదని, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లుగా ఎస్ఐ తెలిపారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ రమేష్ తెలిపారు.

ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : దోమ కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం యాగ్నిక్ ఆదివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం నందు దోమల నియంత్రణ కు తీసుకోవలసినటువంటి పద్ధతులు దోమ కాటుకి గురికాకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, దోమల ద్వారా వ్యాపించు వ్యాధుల నియంత్రణ పై అవగాహన,మరియు సర్ రోనాల్డ్ రాస్ గురించి వివరంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల వైద్య అధికారి డాక్టర్ ఎం యాగ్నిక్, మార్కాపూర్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, బీసీ హాస్టల్ వార్డెన్ కె.లక్ష్మీ నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ డి లక్ష్మీనాయక్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ టీచర్ తులసి నాయక్, ఏఎన్ఎం కే నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర - ముండ్లమూరు : మండలంలోని పులిపాడు ఎస్సీ కాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ బదిలీపై ఉల్లగల్లు ప్రాథమిక పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడు ఎస్.కె మస్తాన్ వలికి కాలనీవాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. చిత్తశుద్ధితో పని చేస్తే తగిన గౌరవం లభిస్తుందని మాజీ సర్పంచి, దర్శి మార్కెట్ యార్డు డైరెక్టర్ దాసరి ఏలియా అన్నారు. అనంతరం ఆయనను పూల మాలలతో దుశ్శాలువతో సన్మానించారు. ఉపాధ్యా యులు ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

'చింతలచెరువు'కు శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు: రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కనిగిరిలో ఆదివారము నూతన గృహప్రవేశము చేశారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని సత్యనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశం మీ జీవితాలలో సకల సౌభా గ్యాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని మన స్ఫూర్తిగా కోరు కుంటున్నానని దారపనేని చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మన్నేపల్లి పెద్దన్న, అంబటి కొండారెడ్డి, పామూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దిన్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

వివాహ వేడుకల్లో ఎంఎల్ నారాయణ, దారపనేని

విశాలాంధ్ర - ఒంగోలు : పట్టణ సిపిఐ సీనియర్ నాయకులు వజ్రాల సుబ్బారావు, అంకమ్మ దంపతుల కుమారుడు సురేంద్రబాబు, నరసరావుపేటకు చెందిన ముక్కంటి కోటేశ్వరరావు, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె వెంకట సుమల వివాహ మహోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో వైభవముగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మాజీ సింగల్ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి దశరథ రామయ్య, తెలుగు యువత నాయకులు లక్ష్మీ నరసిపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ఆర్ వెంకట్రావు, సయ్యద్ యాసిన్, కే వీరారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా మొహిద్దిన్ పాల్గొన్నారు.